ప్రత్యేక గుర్తింపు తప్పనిసరి

- సదరం కార్డు కోసం యూడీఐడీ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్
- జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్, మార్చి 11 : దివ్యాంగులకు ప్రత్యేక వైకల్య గుర్తింపు తప్పనిసరి అని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. ఇందుకు సంబంధించి సదరం కార్డు కోసం యూడీఐడీ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్యం గుర్తింపు కార్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యూడీఐడీ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేలా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, వీఎల్ఈ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితోపాటు యూడీఐడీ పోర్టల్, సొంత మొబైల్ ద్వారా రిజిస్ట్రేషన్, స్లాట్లు చేసుకోవచ్చని తెలిపారు. క్యాంపుల వివరాలు మెసేజ్ ద్వారా తెలియజేయనున్నట్లు తెలిపారు. 21 రకాల వైకల్యం కలిగిన వారు యూడీఐడీ (యూనిక్ డిజాబిలిటీ ఐడీ) కార్డును పొందవచ్చన్నారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయనున్నట్లు తెలిపారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్న వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురి కాకుండా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలగకుండా ర్యాంపు, తాగునీరు, టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీఆర్‌డీవో శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి వెంకటారమణ, డీసీహెచ్‌ఎస్ ప్రదీప్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, సూపరింటెండెంట్ వినోద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఆహ్వానం

బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును మంగళవారం మాడ్గుల మండల పరిధిలోని మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకుడు కొర్ర శంకర్ నాయక్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఈ నెల 16న జరిగే తన కుమార్తె వివాహానికి రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు.

-మాడ్గుల, మార్చి 11

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మంగళవారం ఆమనగల్లు మున్సిపాలిటీ తెలంగాణ జాగృతి మహిళ విభాగం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.

- ఆమనగల్లు, మార్చి 11

గ్రూప్-2 ఫలితాల్లో తిర్మలాపూర్ యువకుడి ప్రతిభ

రాఘవేందర్‌గౌడ్

కులకచర్ల, మార్చి 11 : మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన బల్ల రవీందర్‌గౌడ్ కుమారుడు రాఘవేందర్ గౌడ్ గ్రూప్-2 ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో ఆయన రాష్ట్ర స్థాయిలో 26వ ర్యాంకు సాధించాడు. ఎంజెడ్‌లో-2లో 13వ ర్యాంకు, జోన్-6లో 4వ ర్యాంకు, జోన్-6బీసీ-బీలో మొదటి ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష దరఖాస్తు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని ఫ్యాకల్టీ ల కేటగిరి-2 పీహెచ్డీ సీట్ల భర్తీకి నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసేందుకు గడువును పొడిగించినట్లు ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. రూ.2000 అపరాధ రుసుముతో ఈనెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చేనెల 25వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

ఎంఫార్మసీ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఫార్మసీ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ రెండో సెమిస్టర్ వన్ టైం ఛాన్స్ బ్యాక్లాగ్ పరీక్షలను ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

ఓటీఎస్‌కు స్పందన కరువు

ముందుకు రాని ఆస్తి పన్ను బకాయిదారులు

సిటీబ్యూరో, మార్చి 11 (నమస్తే తెలంగాణ): ఆస్తి పన్ను బకాయి ఒకేసారి చెల్లించి 90 శాతం రాయితీ పొందాలని, వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్)ను సద్వినియోగం చేసుకోవాలన్న జీహెచ్ఎంసీ పిలుపునకు బకాయిదారుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదు. ఈ నెల 7న ఓటీఎస్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఆర్థిక సంవత్సరం ఈ నెలాఖరులో ముగుస్తుండటం, నిర్దేశిత లక్ష్యం రూ.2100 కోట్లకు చేరాలంటే ఓటీఎస్‌తో సాధ్యమని అధికారులు అంచనా వేశారు. ఐతే ఓటీఎస్‌ను బకాయిదారులందరూ సద్వినియోగం చేసుకుంటారని, తద్వారా రోజుకు రూ.20కోట్లకు పైగా ఆదాయం వస్తుందని అధికారులు భావించారు. ఈ మేరకు డీసీలు, బిల్ కలెక్టర్లు, కింది స్థాయి అధికారులు ఐదు లక్షలకు పైబడి ఉన్న బకాయిదారులపై స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. అయినప్పటికీ గడిచిన రెండు రోజులు రూ.5 నుంచి 6 కోట్లు మాత్రమే వసూలు అవుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓటీఎస్‌పై ఐటీ విభాగం విస్తృత ప్రచార లేమితో ఆశించిన స్థాయిలో ఓటీఎస్ వసూళ్లు రావడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా మంగళవారం నాటి వరకు 12.60 లక్షల మంది నుంచి రూ. 1566 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకున్నది.

అరుణకుమారికి ప్రత్యేక జ్యూరీ అవార్డు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 11: చిల్డ్రన్స్ నేచర్ అండ్ వైల్డ్ లైఫ్ చిత్రోత్సవాల అవార్డు కార్యక్రమంలో కొండపల్లి బొమ్మల నుంచి ప్రేరణ పొందిన స్టాప్ ఫ్రేం యానిమేషన్ రూపొందించిన ఎం. అరుణకుమారి ప్రత్యేక జ్యూరీ అవార్డును అందుకున్నారు. లకిడికాపూల్‌లోని హోటల్‌లో జరిగిన నాలుగవ చిత్రోత్సవంలో హైదరాబాద్ నుంచి అరుణకుమారి ఒక్కరే ఈ అవార్డును అందుకున్నారు. అమ్మమ్మ చెప్పే నీతి కథలు, రామాయణం, మహాభారతంలో మూలాలు ఉన్న వాడుకలలో లేని కథలను పిల్లలకు చెప్పాలనే ఉద్దేశంతో పలు యానిమేషన్ చిత్రాలను నిర్మించి దేశ, విదేశాలలో ఫిల్మ్ ఉత్సవాలకు పంపించినట్లు అరుణకుమారి తెలిపారు. అరుణకిరణాలు క్రియేషన్స్ ఎకేసీ యూట్యూబ్ ఛానెల్ పలు షార్ట్ ఫిల్మ్ చిత్రాలు, లఘు చిత్రాలు, పాటలు పిల్లల కోసం తీసుకువచ్చినట్ల ఆమె వెల్లడించారు. ఈ వేడుకలలో ప్రొడ్యూసర్ ఎం. శ్రీహర్ష, డైరెక్టర్ భాను ప్రకాష్, సంగీతం సమకూర్చిన లామీ పాల్గొన్నారు.

కేంద్రం జర్నలిజాన్ని పునర్నిర్వచించాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కార్తీక్‌రెడ్డి

చేవెళ్ల రూరల్, మార్చి 11 : కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులకు గుర్తింపునిస్తూ జర్నలిజాన్ని పునర్నిర్వచించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ మాజీ అధ్యక్షుడు, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ దేవులపల్లి అమర్ పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఇండియన్ జర్నలిస్టు యూనియన్, ఐజేయూ అనుబంధం) రంగారెడ్డి జిల్లా ద్వితీయ మహాసభల కార్యక్రమం మంగళవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని ప్రొద్దటూరు రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రగతి రిసార్ట్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవులపల్లి అమర్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు కే.విరాహత్ అలీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవుల పల్లి అమర్ మాట్లాడుతూ.. గత జర్నలిజానికి, ప్రస్తుత జర్నలిజానికి వ్యత్యాసం చాలా ఉన్నదన్నారు. యూనియన్ విధి, విధానాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర వాటిని జర్నలిస్టులతో చర్చించారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. జర్నలిస్టులు కాలానికి అనుగుణంగా ముందుకు సాగి సమ సమాజ నిర్మాణంలో తమ వంతు గురుతర బాధ్యత నిర్వహించాల్సిన అవసం ఉందన్నారు. మళ్లీ ప్రజలు అవకాశం కల్పిస్తే జిల్లా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించేలా కృషి చేస్తానన్నారు.

రూ.3 లక్షల చెక్కు అందజేత

రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య బీమా ప్రీమియానికి సంబంధించిన రూ.3లక్షల చెక్కును బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి యూనియన్ సభ్యులకు అందజేశారు.

జర్నలిస్టులకు సన్మానం..

25 ఏండ్లుగా జర్నలిస్టులుగా సేవలిందిస్తున్న వారిని యూనియన్ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సలీం, రాష్ట్ర నాయకుడు మోతె వెంకట్ రెడ్డి, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల, మండలాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

పాత పద్ధతిలోనే ఐసీడీఎస్ సేవలు కొనసాగాలి

కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారికి వినతిపత్రం అందచేస్తున్న అంగన్‌వాడీ, సీఐటీయూ నాయకులు

- అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి
- ఈ నెల17, 18తేదీల్లో అంగన్‌వాడీ సెంటర్ల బండ్‌కు పిలుపు

ఆదిబట్ల, మార్చి 11 : ఐసీడీఎస్ సేవలను పాత పద్ధతిలోనే కొనసాగాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, జిల్లా కార్యదర్శి కవిత డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. ఈ నెల 17, 18 తేదీల్లో జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల బండ్‌కు పిలుపునిస్తూ మంగళవారం వారు సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే సీఎంశ్రీ పథకాన్ని పూర్తి రద్దు చేయాలన్నారు. ఈ నిధులను ఐసీడీఎస్‌కు కేటాయించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా చట్టాన్ని అమలు చేసే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. అంగనవాడీ టీచర్స్, హెల్పర్స్‌కు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్యాట్యూటీ, గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మేనిసెస్టోలో సూచించిన ప్రకారం వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. నాలుగు వేల మంది అంగన్ వాడీ టీచర్లకు పెండింగ్‌లో ఉన్న 10 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, హెల్పర్లను నియమించాలన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్లకు ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17, 18 తేదీల్లో రెండు రోజుల పాటు అంగన్‌వాడీ కేంద్రాలను బంద్ చేసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వంటా వార్పు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు బేబి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

- న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి డీబీ శీతల్
- విద్యార్థులకు చట్టాలపై అవగాహన

మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి డీబీ శీతల్

ధారూరు, మార్చి 11 : విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి డీబీ శీతల్ అన్నారు. మంగళవారం వికారాబాద్ పట్టణంలోని తక్షశిల డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటితరం యువత ఎలాంటి తప్పుడు మార్గాల్లో వెళ్తున్నారు.. మాదకద్రవ్యాల వినియోగానికి ఎలా దూరం గా ఉండాలి.. వాటిని వినియోగిస్తే ఎలాంటి నష్టాలు వాటిల్లుతాయనే తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. వాహనాలు నడి పే యువకులు కచ్చితంగా చట్టంలోని నిబంధనలు పాటించాలన్నారు. కళాశాలలో ఎవ రూ ర్యాగింగ్ చేయరాదని, ఇందుకు సంబంధించిన చట్టాలు కఠినంగా ఉండడంతో పాటు శిక్షలు కూడా అలాగే ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి.వెంకటేశ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్, బోధన సిబ్బంది తదితరులు ఉన్నారు.

నూతన పింఛన్లు మంజూరు చేయాలి

పరిగి ఎంపీపీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్ తదితరులు

పరిగి, మార్చి 11 : ప్రభుత్వం వెంటనే నూతన పింఛన్లు మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం పరిగిలోని మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలో లేనపుడు ఒకలా, అధికారంలోకి వచ్చిన తర్వాత మరోలా ప్రవరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని, ప్రస్తుతం ఇస్తున్న పింఛన్లు డబుల్ చేస్తామంటూ హామీ ఇచ్చి 14 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం కొత్త వాటిని మంజూరు చేయకపోవడంతోపాటు పింఛన్ డబ్బులు పెంచడం లేదన్నారు. నూతన పింఛన్ల కోసం దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు ఆశగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు, వితంతు, వృద్ధాప్య పింఛన్లు రూ.4వేలకు పెంచాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. అనంతరం ఎంపీడీవో కరీమ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం పరిగి డివిజన్ ఇన్‌చార్జి లక్ష్మయ్య, నాయకులు నారాయణ, చుక్కయ్య, వెంకటేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నూనెగింజల సాగుపై 13న సదస్సు

వ్యవసాయ యూనివర్సిటీ, మార్చి 11: భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి-భారతీయ నూనెగింజల పరిశోధనా సంస్థ(ఐఐసీఆర్-ఐఐఓఆర్)జాతీయ నూనెగింజల సంస్థ ఈనెల 13న సదస్సు, కిసాన్ మేళా నిర్వహించనున్నట్లు రాజేంద్రనగర్‌లోని భారతీయ నూనెగింజల పరిశోధనా సంస్థ (ఐకార్-ఐఐఓఆర్)ఆసంస్థ నిర్దేశకులు డా. రవికుమార్ మాధూర్ తెలిపారు. హైదరాబాద్, నూనెగింజలలో పలు అధిక దిగుబడినిచ్చే వంగడాలను అభివృద్ధి చేయడంతో పాటు గత మూడు శతాబ్దాలుగా జీవ నియంత్రణ సాంకేతికత రంగంలో వివిధ ట్రైకోడ్రైర్మా, బీటీ, సంబంధిత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో దేశ వ్యాప్తంగా ఘనత సాధించిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తదితర దేశంలోని పలు రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున ఈ మేళాలో పాల్గొననున్నారన్నారు.

కాంగ్రెస్ ఆశలు గల్లంతు!

- 16నెలలుగా మంత్రివర్గంలో ప్రాతినిధ్యం దొరకని గ్రేటర్
- నిన్నటిదాకా ఎమ్మెల్సీ టు క్యాబినెట్ ఆశల్లో ఉన్న నేతలు
- తెరపైకి అంజన్, మధుయాష్కీ, ఫిరోజ్‌ఖాన్, దానం, అజారుద్దిన్ పేర్లు చక్కర్లు
- ఎక్కని గడప... దిగని గడప.. అన్నట్లుగా శతవిధాలా ప్రయత్నం
- అధిష్ఠానం కరుణించకపోవడంతో తీవ్ర నిరాశలో ఆశావహులు

సిటీబ్యూరో, మార్చి 11 (నమస్తే తెలంగాణ): ఒక్క దెబ్బకు రెండు పిట్టలు! అన్నట్టుగా.. నిన్నటిదాకా గ్రేటర్ కాంగ్రెస్ నేతల గురి ఇట్లనే ఉండె. ఆషామాషీ కాదు.. ఎమ్మెల్సీ టు క్యాబినెట్ దిశగా.. పైకి ఎమ్మెల్సీ ప్రయత్నాలైనా.. ఆ కొమ్మ పట్టుకొని మంత్రివర్గం దాకా ఎక్కాలని తెగ పోరాడారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఎక్కే గడప.. దిగే గడప.. అన్నట్లు ఎవరిస్థాయిలో వాళ్లు అన్ని అస్త్రాలూ సంధించారు. అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు అందివచ్చిన దారులన్నింటినీ వినియోగించారు. చివరకు కొందరు బహిరంగ వేదికలపై 'ఎమ్మెల్సీ టు క్యాబినెట్' ఆకాంక్షను తమకు తోచిన కోణంలో వ్యక్తం చేయడమే కాదు.. పరోక్షంగా పార్టీకి హెచ్చరికలు కూడా చేశారు. కానీ ఆశలు గల్లంతయ్యాయి. పార్టీ అధిష్ఠానం రెండ్రోజుల కిందట ఇచ్చిన ఎమ్మెల్సీల జాబితాలో అసలు గ్రేటర్‌కు స్థానమే దక్కకపోవడంతో 'అయినా.. అనుకున్నాయన్ని జరుగుతయా?' అని నిట్టూరుస్తున్నారు. మరి.. ఇంత జరిగినా ఎవరూ గళం మాత్రం విప్పడం లేదు. కారణం.. 'నాకు దక్కకున్నా సరే.. గ్రేటర్‌లోని ఇతర ఆశావహులకైతే దక్కలేదు చాలు..' అనుకుంటున్నారు. హమ్మయ్య.. ఇప్పటికైతే మంత్రివర్గంలో గ్రేటర్ బెర్త్ ఖాళీనే! మరో అవకాశం రాకపోదా!! అని తమకు తాము సర్ది చెప్పుకుంటున్నారు. మరో ఏడాది దాకా ఖాళీ అయ్యే ఎమ్మెల్సీలు లేకపోవడంతో వాళ్లకు నిద్దుర కరువైన దుస్థితి నెలకొంది.

కాంగ్రెస్ వచ్చింది.. గ్రేటర్ ప్రాతినిధ్యం పోయింది..!

ఎలాగైనా ఎమ్మెల్సీ దక్కించుకుని మంత్రివర్గంలో బెర్త్ ఖరారు చేసుకోవాలని ఆశపడిన గ్రేటర్ ఆశావహులకు నిరాశే మిగిలింది. ఎమ్మెల్యేల కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ వచ్చింది మొదలు.. గ్రేటర్‌లోని పలువురు నేతలు జాబితాలో చోటు దక్కించుకునేందుకు చేయని ప్రయత్నమంటూ లేదు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రివర్గంలో ఇప్పటిదాకా గ్రేటర్ ప్రాతినిధ్యం లేకుండా పోయింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆ పార్టీకి ఒక్క స్థానం కూడా దక్కలేదు. ఆపై కంటోన్మెంట్‌కు వచ్చిన ఉప ఎన్నికలో శ్రీగణేష్‌ను విజయం వరించింది. కానీ ఆయన అప్పటికప్పుడు బీజేపీ నుంచి వచ్చి టికెట్ దక్కించుకున్న ప్యారాచూట్ నేతనే. దీంతో మంత్రివర్గంలో గ్రేటర్ ప్రాతినిధ్యం మార్గం సుగమం కానట్లేనని పార్టీ నేతలే కుండబద్దలు కొడుతున్నారు.

అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలు గత పదేండ్ల బీఆర్ఎస్ హయాంలోనూ రాష్ట్ర మంత్రివర్గంలో గ్రేటర్ ప్రాతినిధ్యానికి అత్యంత ప్రాధాన్యం ఉంది. కేసీఆర్ ప్రభుత్వంలోని మంత్రివర్గంలో తొలి దఫా ఇద్దరు... రెండో దఫాలో ఏకంగా ముగ్గురికి ప్రాతినిధ్యం కల్పించారు. అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్యాబినెట్‌లో గ్రేటర్ ప్రాతినిధ్యమే లేకుండా పోవడాన్ని పార్టీవర్గాలే పెద్ద లోటుగా భావిస్తున్నాయి. అందుకే గ్రేటర్ పరిధిలోని కీలక కాంగ్రెస్ నేతలు పలువురు గత కొంతకాలంగా తీవ్రంగా చమటోడ్చినా ఫలితం దక్కలేదు.

ఒక్కొక్కరిది ఒక్కో వ్యథ!

గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం దక్కకపోవడంతో మంత్రివర్గంలోనూ ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రజాక్షేత్రంలో విజయం వెక్కిరించినా.. కనీసం అధిష్ఠానం కనికరిస్తే వయా ఎమ్మెల్సీ మంత్రివర్గంలో చోటు దక్కించుకుని బుగ్గకారులో తిరగాలని పలువురు నేతలు తెగ కలలు కన్నారు. ఇందులో భాగంగా ఇటీవల వచ్చిన ఐదు ఎమ్మెల్సీ స్థానాల నోటిఫికేషన్‌తో వాళ్ల కలలకు రెక్కలొచ్చినట్లయ్యాయి. అందుకే అనేక రకాలుగా అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు.

☞ఎల్బీనగర్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ ఈ జాబితాలో ముందు వరుసలోనే ఉన్నారు. ఇక్కడి 'ముఖ్య'నేతతో అంతగా సత్సంబంధాలు లేకున్నా హస్తిన నుంచి నరుక్కు వచ్చే అనుభవం, సామర్థ్యం ఆయనకుంది. ఈ క్రమంలో ఎల్బీనగర్ గ్రేటర్ పరిధిలోకి వస్తున్నందున ఎమ్మెల్సీగా 'ఒక్క ఛాన్సు' ఇస్తే ఇట్టే మంత్రివర్గంలో బెర్త్ ఖరారు చేసుకోవచ్చని ఆశించారు. కానీ ఏకంగా రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం వచ్చినప్పటికీ జాబితాలో మాత్రం అదృష్టం వరించలేదు.

☞మాజీ ఎంపీ, పార్టీ సీనియర్ నేత అంజన్‌కుమార్ యాదవ్.. మనసులోని కోరికను ఎప్పుడూ దాచుకున్న దాఖలాలు లేవు. తనయుడికి చిన్న వయసులోనే రాజ్యసభ భాగ్యం కలిగినప్పటికీ.. తన లోని మంత్రివర్గ కోరిక మాత్రం కుదురుగా ఉండనీయడంలేదు. అందుకే తనయుడు అనిల్‌కుమార్‌కు ఎంపీ అవకాశం ఇచ్చినా సరే! తన కోటా తనదేనంటున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ స్థానాల నోటిఫికేషన్ రాకముందే బహిరంగంగానే తన మనసులోని మాటను అనేకసార్లు వెల్లడించడమే కాకుండా గతంలో తనకొచ్చిన అవకాశాలు ఎలా వచ్చాయి.. గడపదాకా వచ్చిన అవకాశాలను ఎవరు కొల్లగొట్టారనేది కూడా ఏకరువు పెట్టారు. ఒక దశలో ఒక సామాజిక వర్గాన్ని సైతం లక్ష్యంగా ఎంచుకున్నారు. ఎందుకంటే ఎమ్మెల్సీ అవకాశాల్లో వాళ్లేమైనా మోకాలడ్డుతారేమోనని పరోక్షంగా హెచ్చరించారు. కానీ అధిష్ఠానం మనసులో సమీకరణాలన్నీ వేరే విధంగా ఉండటంతో అంజన్‌కుమార్ పాచికలన్నీ వృథాగానే మిగిలిపోయాయి.

☞మైనార్టీ కోటాలో తమకు అవకాహస్తం ఒడిలో ఒదిగిపోయారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో 'ముఖ్య'నేత పిలిచి మరీ పక్కనే తిప్పుకోవడంతో తన దశ మారిందనుకున్నారు. కానీ ఏదో ఒక సినిమాలో అన్నట్లు.. దురదృష్టం బెడ్‌రూంలో దుప్పటి తన్నుకుని పడుకుంటే ఏం చేస్తాం?! అన్నట్లు సికింద్రాబాద్ లోక్‌సభ స్థానంలో ఓటమి వెక్కిరించడమే కాకుండా క్యాబినెట్ కలలు కరిగిపోయాయి. చివరకు నియోజకవర్గంలో అధికారులు సైతం తన మాట వినకపోవడంతో ప్రతిసారీ 'సీఎంతో మాట్లాడతా' అని సర్దుకుపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఎన్నికల బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ల నిరసన

సిటీబ్యూరో, మార్చి 11(నమస్తే తెలంగాణ): ఎన్నికల బిల్లులు చె